క్లుప్తంగా

వైభవంగా సాయి మందిర వార్షికోత్సవాలు



పల్లకి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిర్డీ సాయి మందిరం తృతీయ వార్షికోత్సవంలో భాగంగా గురువారం రాత్రి పల్లకి ఉత్సవం, గ్రామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో సాయిబాబా విగ్రహాన్ని ఉంచి ఊరేగింపు నిర్వహించారు. అలాగే శేజాహారతి, పవళింపు సేవ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కడియం రామచంద్రయ్య, తాళ్లూరి కిషోర్‌బాబు, ఆలయ అర్చకుడు ఖండవిల్లి సాయిరాం, పాక వీరేష్‌యాదవ్, కూర శంకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ

నాగారం : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ జి.ముత్తయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్‌కాల్‌లను నమ్మవద్దని సూచించారు. సైబర్ మోసాల వల్ల అనేక మంది తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం నంబర్లు, ఓటీపీ తదితర వాటిని బహిర్గతం చేయవద్దని ప్రజలకు సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే 100కు డైల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకట్రాములు, పోలీసు సిబ్బంది నాగరాజు, చైతన్య, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరం ప్రారంభం



మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ జానయ్య యాదవ్

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని సిటీ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన మెగా వైద్యశిబిరాన్ని శుక్రవారం డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సూర్యాపేట జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాకు వైద్య రంగంలో అనేక వసతులతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, విధిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లపు నరేష్, మారుతి, వినయ్, సిబ్బంది వెంకటేష్, మహేష్, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏపూరి సోమన్న

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఎర్ర రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ నాయకుడు ఏపూరి సోమన్న శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు చింతకుంట్ల పరమేష్, ఎర్ర అనుదీప్‌కుమార్, ప్రశాంత్, అర్జున్, తడకమళ్ల శ్రీను, ముసుకు శ్రీను, దిలీప్‌నాయుడు పాల్గొన్నారు.

సమాజానికి ఇచ్చే ఆఖరి బహుమతి అవయవదానం

భానుపురి : ప్రతి వ్యక్తి ఈ సమాజానికి ఇచ్చే ఆఖరి బహుమతి అవయవదానమని స్పందన సేవాసంస్థ కార్యకర్త గుండా వెంకటప్పయ్య అన్నారు. పట్టణంలోని కృష్ణాటాకీస్ ప్రాంతానికి చెందిన బుద్ధ శ్రీనివాస్ స్వచ్ఛందంగా అవయవదానం చేయడానికి ముందుకొచ్చి శుక్రవారం అంగీకారపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ అన్నపూర్ణ, నారబోయిన సత్యనారాయణ, గుండా శాంత, స్పందన సేవా సంస్థ ప్రెసిడెంట్ గుండా రమేష్, మిట్టకోల కోటయ్య, వెంకటనారాయణ, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత గుండా రమేష్, హనుమాన్ల పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

వారసంత.. వసతుల చింత

- తుంగతుర్తి సంతలో కొరవడిన కనీస సౌకర్యాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తుంగతుర్తిలోని సంత

తుంగతుర్తి : తుంగతుర్తిలో ప్రతి సోమవారం నిర్వహించే సంతలో వసతులు కరువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే సంతకు సుమారు 1000 నుంచి 1500 మంది వస్తుంటారు. ఈ సంతలో వ్యాపారం లక్షల్లో సాగుతుంది. సంతలో కూరగాయలు, మేకల, గొర్రెల క్రయ, విక్రయాలు జరుగుతుంటాయి. సంత నిర్వహణకు ప్రతి సంవత్సరం టెండర్లు నిర్వహిస్తారు. ఈ టెండర్ ద్వారా గ్రామ పంచాయతీకి లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుత సంవత్సరం రూ.4.50లక్షలకు సంత వేలం జరిగింది. ఇంత ఆదాయం సమకూరుతున్నా సంతలో కనీస సౌకర్యాలను కల్పించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంతలో నీటి సౌకర్యం, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఏ ఒక్కటి కూడా లేదు. దీంతో సంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మేకల, గొర్రెల సంత ప్రైవేటు స్థలంలో నిర్వహిస్తుండటంతో స్థల కొరతతో పాటు మౌలిక వసతులు లేక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. సంతకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని వ్యాపారులు కోరుతున్నారు. సంత నిర్వహణ సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నడుస్తుంది. ఈ సమయంలో ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. సంతలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంలు పడుతుండటంతో పాటు, దొంగలు సైతం తమ చేతివాటం చూపిస్తున్నారు. గతంలో పలువురి సెల్‌ఫోన్లు సంతలో చోరీకి గురయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి సంతలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



తుంగతుర్తిలో జరిగే వారాంతపు సంతలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి. సంతకు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు వస్తుంటారు. సంతలో తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, లైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– గోపగాని రమేష్, తుంగతుర్తి

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మ సాగర్‌రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి, ఐఎన్టీయూసీ జాతీయ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్, అబ్దుల్ రెహమాన్, పట్టణ నాయకులు జమాల్ బాబా, పుట్ట రవీందర్ రెడ్డి, అమర్‌నాథరెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు జహీర్, మడిపల్లి విక్రమ్, నాయకులు బైరు వెంకన్నగౌడ్, గుడిపుడి వెంకటేశ్వర రావు, సయ్యద్ సలీం, మీలా వంశీ, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీడీఓ

చివ్వెంల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నాటిన మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ ఎల్. లక్ష్మి, మండల ప్రత్యేకాధికారి జి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గ్రీన్ డే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు వట్టిఖమ్మం పహాడ్‌లో హరితహారం మొక్కలకు నీరు పోసి మాట్లాడారు. భావితరాల భవిష్యత్ దృష్ట్యా మొక్కలను పెంచాలని సూచించారు. దీని వల్ల వాతావరణ కాలుష్య నివారణతో పాటు, ప్రాణికోటికి జీవనాధారమైన ఆక్సిజన్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, ఏపీఓ నాగయ్య, సర్పంచ్ కటకొండ కరుణ శ్యాంసన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సూర్యాపేటటౌన్ : వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యంతో కూడిన డ్రైవింగ్ ప్రమాదకరమని జీఎంఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో జీఎంఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్‌ను, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టును ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటేషులు, కర్నాటి కిషన్, జీఎంఆర్ మేనేజర్ ఎల్.రమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని వినతి



విద్యాశాఖమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న భవిత విద్యాసంస్థలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుక్రవారం హైదరాబాద్‌లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. గాయాలైన విద్యార్థులను యాజమాన్యం పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ఆరోపించారు. భవిత యాజమాన్యం తప్పుడు పత్రాలను సమర్పించి విద్యార్థులను మోసం చేస్తోందని తెలిపారు. ఈ విషయమై మంత్రి స్పందిస్తూ తక్షణమే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల చైర్మన్ బోసన్న, విద్యార్థి జేఏసీ చైర్మన్ సగరపు ప్రసాద్, వీరన్న, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వీరబోయిన లింగయ్య యాదవ్, చిన్న శ్రీశైలం, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యాసంస్థలను సీజ్ చేయాలి

భానుపురి : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన భవిత విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని మాదిగ విద్యార్థి సమైక్య (ఎంఎస్‌ఎఫ్) సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ బత్తుల వెంకట్రాములుమాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం భవిత కాలేజీలో గోడ కూలి 13 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జ భరత్ సింహ, గోపాల్‌దాస్, నాగార్జునమాదిగ, సందీప్‌మాదిగ, నరేష్‌మాదిగ, జోసెఫ్‌మాదిగ, లెనిన్, మనోజ్, మురళీ, శివ, పల్లేటి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టర్ల తొలగింపును వ్యతిరేకిస్తూ రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బావుల ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తూ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాలని చూస్తోందని, ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపును వెంటనే విరమించుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి అన్నారు. వ్యవసాయ బావుల ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపును నిరసిస్తూ శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్లులో సూర్యాపేట–దంతాలపల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపుతో రైతులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. స్టార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంధ్యాల సైదులు, పాటి కరుణాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సకినాల వెంకన్న, మాధవరెడ్డి, రాజయ్య, సుందర్, హేమసుందర్, యాదగిరి, నగేష్, మల్లయ్య, నాగార్జున పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



తిరుమలగిరి : మాట్లాడుతున్న అధికారి స్రవంతి



చివ్వెంల : మాట్లాడుతున్న సర్పంచ్ నిర్మల

తిరుమలగిరి : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయని ఉద్యానవనశాఖ అధికారి స్రవంతి అన్నారు. శుక్రవారం మండలంలోని తొండ, మామిడాల గ్రామాల్లో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ పంట సాగు చేయడానికి సబ్సిడీ అందజేస్తుందన్నారు. ఎకరంలో 50 మొక్కల వరకు వేసుకోవచ్చని, దిగుబడి 12 నుంచి 15 టన్నుల వరకు వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ పంట వేసుకోవడానికి ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మూల అశోక్ రెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, ఏఈఓలు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రైతులు అంజయ్య, వెంకట్ రెడ్డి, హరిశ్చంద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

నూతనకల్ : ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తుంగతుర్తి ఏడీఏ జగ్గునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, ఉద్యానవన శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. పతాంజలి గ్రూప్ వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన నర్సరీల ద్వారా రైతులు ఎకరాకు రూ.1140 చెల్లించినట్లయితే ఉచితంగా మొక్కలను రవాణా చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రైతులకు సబ్సిడీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ మురళీ, ఏఈఓ శ్రావణి, రైతులు, పతాంజలి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చివ్వెంల : రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని జి.తిర్మలగిరి సర్పంచ్ కంచర్ల నిర్మల గోవింద రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులకు ప్రభుత్వం రాయితీ సౌకర్యం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, ఏఈఓ పవన్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : మాట్లాడుతున్న ఏడీఏ జగ్గునాయక్

ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న నాయకులు

సూర్యాపేట : విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట జిల్లా మెడికల్ హబ్‌గా మారిందని, ప్రజారోగ్యమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతుందని బీఆర్‌ఎస్ పట్టణ అధికార ప్రతినిధి, అడ్వకేట్ నాతి సవీందర్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. సూర్యాపేటలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్‌సీ చిలుముల శ్రీనివాసరెడ్డి, తంగెళ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, కాకి మల్లారెడ్డి, ఆరోగ్యమిత్ర రమణ, ఆపరేటర్లు జగదీష్, భూతరాజు మధు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో పేదల జీవితాల్లో వెలుగులు



తిరుమలగిరి : చింతలకుంట తండాలో కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో కంటి వెలుగు పరీక్షల వివరాలు వెల్లడిస్తున్న వైద్యసిబ్బంది



సూర్యాపేట : మొక్కకు నీరు పోస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పెద్ద ఆస్పత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటి వెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం వాటరింగ్ డే సందర్భంగా వార్డులోని మొక్కలకు నీరు పోశారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని వార్డులోని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఈఈ జీకేడీ ప్రసాద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ పిల్లల వెంకటేశ్వర్లు, డాక్టర్ మౌనిక, ఏఎన్‌ఎం సునీత, ఆశాలు చైతన్య, వసంత, మరియమ్మ, ఆర్పీలు అనపర్తి రాణి, రాజేశ్వరి, వార్డు ప్రముఖులు సకినాల జానయ్య, రావుకొల్లు వెంకన్న, రావుకొల్లు లింగయ్య, బొలికొండ రవి, అన్నపూర్ణపు నరేందర్, మనీ, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వైద్యపరీక్షలు చేయించుకోవాలని గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జమ్మిలాల్ కోరారు. శుక్రవారం చింతలకుంటతండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సమతారాణి, స్వరూపాకుమారి, సంధ్యారాణి, కిరణ్ పాల్గొన్నారు.

కాసర్లపహాడ్‌లో 'కంటి వెలుగు' పూర్తి

అర్వపల్లి : రెండోవిడత కంటివెలుగు కార్యక్రమం కాసర్లపహాడ్‌లో శుక్రవారం పూర్తయింది. ఈ నెల 14 నుంచి 24వరకు 9రోజులపాటు కంటివెలుగు కార్యక్రమాన్ని జరిపారు. మొత్తం 1160మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైనవారికి అద్దాలు, మందులు పంపిణీ చేసినట్లు కంటివెలుగు మండల వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, సీహెచ్‌ఓ ఎల్.చరణ్, పంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస రాజు, ఏఎన్‌ఎం నాగరాణి, ఆప్తమాలజిస్ట్ ఏ.వేణు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

కారకులపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న శిరోమణి

దురాజ్‌పల్లి : పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ శిరోమణి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రాణాలు పోసే వైద్య విద్యార్థులకు ప్రాణరక్షణ లేకుండా పోయిందని అన్నారు. సీనియర్ కాగానే జూనియర్లను వేధించాలనుకోవడం సరికాదని, వేధింపుల కారణంగానే పీజీ వైద్య విద్యార్థి ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణ చేపట్టి వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి మోటకట్ల జయమ్మ, దొంతమల్ల విజయ, ఆకారపు జయ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎర్రనర్సయ్య, శేఖర్

అర్వపల్లి : పర్సాయపల్లిలోని బీసీ కాలనీలో ఉపాధి పథకం నిధులు రూ.10లక్షలతో చేపట్టే సీసీరోడ్ల నిర్మాణ పనులను రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పంది ఎర్రనర్సయ్య, సర్పంచ్ పుప్పాల శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ అంకిరెడ్డి లింగయ్య, దేవస్థాన డైరెక్టర్ తోట నర్సయ్య, బానోత్ సైదులు, సుగుణమ్మ, లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ



మద్దిరాల : గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్న జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావు

మద్దిరాల : నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఇంతియాజ్‌ఖాతూన్, మండల పశువైద్యాధికారి ఆసిఫా, గోపాలమిత్రలు లింగమూర్తి, శ్రవణ్, రమేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : గొర్రెలకు, మేకలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు తాపించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో 3212 గొర్రెలకు, 281 మేకలకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ కార్యక్రమంలో ఏడీ డాక్టర్ రవిప్రసాద్, మండల పశువైద్యాధికారి నరేష్, వీఏ రవి, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, రైతులు వీరయ్య, రాములు, శివలింగం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్స్ డే వేడుకలు

భానుపురి : పట్టణ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్ బజార్‌లో అసోసియేషన్ నాయకులు కేక్ కట్ చేశారు. తొలి ప్రింటర్ కనుగొన్న జాన్ న్యూటన్ బర్గ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రవీందర్, పట్టణ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు పాలెల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు గజ్జి కృష్ణ, శ్రీధర్, ఉప్పల సంతోష్, లక్ష్మణ్, జనార్దన్, వెంకటేశ్వర్లు, కిరణ్, వెంకన్న, సందీప్, సత్యనారాయణ, ఎండీ.షఫీ, రంగనాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో 132కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా చిల్పకుంట్ల, వెంకెపల్లి ఫీడర్‌కు సంబంధించి మరమ్మతులు చేపడుతుండటం వల్ల మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఇన్‌చార్జ్ ఎంపీఓగా జానయ్య

పెన్‌పహాడ్ : మండల ఇన్‌చార్జ్ ఎంపీఓగా సీనియర్ పంచాయతీ కార్యదర్శి జానయ్యను నియమించినట్లు ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీఓ నరేష్ దీర్ఘకాలిక సెలవులు పెట్టినందున జానయ్యకు డీపీఓ యాదయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

బీజేపీ జెండా దిమ్మె కూల్చడం దుర్మార్గం

దురాజ్‌పల్లి : బీజేపీ జెండా దిమ్మెను కూల్చడం దుర్మార్గమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కూల్చిన దిమ్మెను పరిశీలించి మాట్లాడారు. ప్రజాగోస – బీజేపీ భరోసా యాత్రలో భాగంగా ప్రతి వార్డులో పార్టీ నూతన దిమ్మెలను ఏర్పాటు చేశామని తెలిపారు. కానీ బీజేపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు దిమ్మెలను కూలుస్తున్నారని అన్నారు. అనంతరం దిమ్మె కూల్చివేతపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సలిగంటి వీరేంద్ర, బూర మల్సూర్, అబీద్ పాల్గొన్నారు.

దేశానికి సేవచేయడం గొప్ప విషయం

సూర్యాపేట రూరల్ : భారత ఆర్మీలో చేరి దేశానికి సేవచేయడం గొప్ప విషయమని ఇమాంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి.శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం అగ్నిపథ్‌కు ఎంపికైన ఆదర్శ పాఠశాల పూర్వవిద్యార్థి రాహుల్‌ను అభినందించారు.

ఘనంగా సైన్స్ డే

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని నం.2 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గులతో సైన్స్, మ్యాథ్స్ నమూనాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకన్న, రోహిత్ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా మడ్డి అంజిబాబు

పెన్‌పహాడ్ : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చీదెళ్ల గ్రామానికి చెందిన మడ్డి అంజిబాబుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు.

60టన్నుల యూరియా రాక

అర్వపల్లి : 'యూరియా కోసం కష్టాలు' అనే శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఒకే రోజు జాజిరెడ్డిగూడెం మండలానికి 60టన్నుల యూరియాను పంపించగా ఈ యూరియాను అర్వపల్లి, అడివెంల, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో రైతులకు పంపిణీ చేశారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూర్ (ఎస్) : పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన గుగులోతు పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబీకులకు మృతుడి 10వ తరగతి స్నేహితులు శుక్రవారం రూ.17వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో రాజేష్, రమేష్, మహేష్, నరేష్, మహేష్, అశోక్, హరీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్, ఏపూరు, మిద్దనపల్లి, ఆత్మకూరు జెడ్పీహెచ్‌ఎస్, ఆత్మకూరు గురుకుల, ఏనుబాముల ఉన్నత పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్‌గౌడ్, మదాసు మహేష్, కన్నపర్తి యశ్వంత్, కె.సంపత్, ఏ.నవీన్, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.